# పోచమ్మ గుడిని తొలగిస్తే ఊరుకునేది లేదు

అధికారులకు సూచించిన ఆలయ కమిటీ

కలెక్టర్ కు వినతిపత్రం అందజేత




3 లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 16 । ఫిబ్రవరి । 2025 । పేజీలు : 19




# అమ్మకు కడుపు కోత

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య , ఉమ్మడి జిల్లా లో సాధారణ ప్రసవాలు క్రమక్రమంగా తగ్గి పోతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ ఎన్ని హెచ్చరికలు జారీ చేసిన అధికారుల నిర్లక్ష్యం వల్ల అమ్మ కు కడుపు కోత తప్పడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రసవ సమయంలో అత్యవసం అయితే తప్ప సిజేరియన్ చేయకూడదని నిబంధనలు ఉన్నా ఉమ్మడి జిల్లా లో కొన్ని ఆసుప్రతుల్లో వాటిని అతిక్రమిస్తున్నాయి. కాసులకు కక్కుర్తి పడి అమ్మ కడుపునకు కోతలు మిగుల్చుతున్నారు. దీంతో తల్లులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రైవేటు ఆసుప్రతుల్లో డబ్బే పరమావధిగా సిజేరియన్లను ప్రోత్సహిస్తుంటే ఇటీవల ప్రభుత్వ ఆసుప్రతుల్లో సైతం అదేబాట పడుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రసవాలను పరిశీలిస్తే పరిస్థితి అర్థమవుతోంది. గతే డాది జూన్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు 3,579 కాన్పులు జరిగితే వాటిలో సాధారణ ప్రసవాలు 1191 కాగా మిగతా 2లో..







6 లో

## మరో సారి కులగణన సర్వే

నేటి నుండి 28 వరకు

గతంలో పాల్గొనని వారికి అవకాశం

టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ నమోదు ద్వారా పాల్గొన వచ్చు


## ముగిసిన మినీ జాతర..

మేడారంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు

7 లో







6 లో

## మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులకు అస్వస్థత

# అమ్మ కు కడుపు కోత



మొదటి పేజీ తరువాయి..

సిజేరియన్లు 2,388 చేయడం గమనార్హం. దీంతో సాధారణ కాన్పుతో ఆరోగ్యంగా ఉండాల్సిన వారు సిజిరియన్ తో మూడు నెలల పాటు మంచా నికే పరిమితం అవ ుతున్నారు. దీంతో రెక్కాడితే కానీ డొక్కాడ ని పేద కుటుంబాల పరిస్థితి దయనీయం గా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతు న్నాయి. అలాగే వీరికి దీర్ఘకాలిక సమస్యలు ఎదురవుతున్నాయి. పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వడంలో జాప్యం తప్పడం లేదు. అలాగే నవ జాత శిశు మరణాలు సంభవిస్తున్నాయి. పసి కందులనను నెలల తర బడి ఆసుపత్రుల్లో ఉండాల్సిన దుస్థితి . సిజేరియన్లను తగ్గించి నార్మ ల్ డెలివరీలను పెంచేందుకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అం దిస్తున్నా క్షేత్ర స్థాయి లో ఫలితం ఇవ్వడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కాన్పు కోసం ప్రవేట్ ఆసుప్రతికి వెళ్లిన గర్భిణులకు వైద్యులు ఎక్కువగా శస్త చికిత్స చేసి ప్రసవం చేస్తున్నారు. ప్రతి పది మందిలో ఒకరో ఇద్దరికి మాత్రమే సాధారణ ప్రసవం అవు తు న్న దాఖలాలు కనిపిస్తున్నాయి నార్మల్ డెలివ రీలో ప్రైవేట్ ఆసుప్రతుల వారికి అనుకున్నంత కానులు వచ్చే పరిస్థితి ఉండదు. దీంతో వారు ఎక్కువగా కడుపు కోతలకే ప్రాధాన్యంఇస్తున్నారు. ఆసుప త్రికి చేరిన వెంటనేఏ ఏదో ఒక సమస్యను చూపి వెంటనే ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని లేకుంటే తల్లిబిడ్డలకు ప్రమాదమని చెప్పి కుటుంబీకులకు భయాందోళనలకు గురి చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. దీంతో గత్యంతరం లేక సిజేరియన్ ను ఒప్పుకున్న తరువాత వారి నుండి అందినకాడికి దండుకుంటున్నారు. పిల్లల వైద్యులు , మత్తు డాక్టర్ , ఆపరేషన్ చేసే సమయంలో వాడే మందులు, ఇతర ఖర్చులు భరించాల్సి ఉంటుంది. సిజేరి యన్ చేయడంతో బాలింత మూడు నెలల పాటు మంచానికే పరిమితం కావాల్సి ఉంటుంది. అలాగే బలహీనంగా మారు తారు. ఆపరేషన్ చేసిన చోట ఇన్ స్పెక్షన్ వస్తుంది. పుట్టిన బిడ్డ కు సైతం సరిగ్గా పాలు ఇవ్వని పరిస్థి తి ఏర్పడుతుంది. సాధా రణ ప్రస వం అయితే వారం రోజుల్లోగానే అన్ని పనులు చేసుకోవచ్చు. పుట్టిన బిడ్డ కూడా యాక్టివ్ గా ఉండే అవకాశాలు ఉంటాయి. ప్రైవేట్ ఆసుప్ర తులకు వెళ్లిన గర్భినులకు నొప్పులు అనుభవించాల్సిన పరిస్థితి రావడం లేదు. కొంత మంది నొప్పుల భయంతో ముందుగానే సిజేరియన్ కు ఒప్పుకుంటున్నారు. మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే ఆ తరువాత కాన్పు లకూ శస్త్ర చికిత్స అనివార్యమవుతుంది. అది ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు కాసుల వర్షం కురుస్తోంది.

# లంబాడి హక్కుల పోరాటంలో చిరస్మరణీయుడుగా నిలిచినది సంత్ సేవాలాల్



### జగదాంబమాత ఆలయపూజారి జాదు నాయక్

### ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ 256వ జయంతి వేడుకలు

నెల్లికుదురు ఫిబ్రవరి15 మేజర్ న్యూస్(సూర్య): లంబాడి,గిరిజనుల హక్కుల పోరాటంలో పోరాడి చిరస్మరణీయంగానిలిచిన గొప్ప మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అనిజగదాం బమాత ఆలయ పూజారిజాదు నాయక్ అన్నారు. శనివారం మండలంలోని,రత్తి రామ్ తండాలోజగదాంబ మాత ఆలయ ప్రాంగణంలోపూజారి జాదు ఆధ్వర్యంలోసంత్ సేవాలాల్ మహారాజ్ 287జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించి,అను చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా డిఎంహెచ్వో మురళీధర్ హాజరై బోగ్ బండారు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూస్వేచ్ఛ సమాన త్వం సౌభ్రాతృత్వాల కోసం పోరాడినగొప్ప నాయకుడు సేవలాల్ అని అన్నారు. భారతదేశంలో 16 కోట్ల లంబాడిల జనాభాతెలంగాణ రాష్ట్రంలో50 లక్షల లంబాడీలో ఉన్నారని,లంబాడీల జీవితాలను జాగ్రుతి చేసి,సన్మార్గంలో నడవడానికి కృషి చేసిన మహనీయుడి జయంతి నిపురస్కరించుకోవడం గర్వ కారంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలోగుగులోతుసెత్రాం నాయక్,



బిచ్చ నాయక్, శ్రీను నాయక్,శంకర్ నాయక్,తావు నాయక్, లక్ష్మణ్ నాయక్, బాలాజీ నాయక్,దాసు నా యక్, రాజు నాయక్,శ్రీనివాస్ నాయక్,మురళీధర్ నాయక్, దేశ్య నాయక్,మంగ్య నాయక్ ,భీమ్లా నాయక్, రానాజీ, రేణుక, యాకన్నా,వెంకన్న,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలి

### గురుకులంను పరిశుభ్రంగా ఉంచాలి

### చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించాలి

### 100 శాతం పన్నుల వసూళ్లు చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి15,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులు ప్రణాళికతో విద్యానభ్యశించి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని జనగామ జిల్లా (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు.శనివారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని అదనపు కలెక్టర్ సంబందిత అధికారులతో సందర్శించారు. ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అధికారులతో సమావేశమై నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. వంటగదిని సందర్శించి సమస్యలను అడిగి తెలుసు





కున్నారు. త్రాగునీటి సౌకర్యం పరిశీలిస్తూ, మరుగుదొడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.లైబ్రరీని, ల్యాబ్ ను సందర్శించారు. గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు.అనంతరం క్లాస్ రూములోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు.పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం కొత్తగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని ఆకస్మికంగా సందర్శించారు. రికార్డుల నిర్వహణ ను పరిశీలిస్తూ 100 శాతం పన్నులు వసూళ్లు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో గొడిశాల రవీందర్,ఎంపీడీఓ విజయశ్రీ, టౌన్ ప్లానింగ్ అధికారి, పంచాయతి కార్యదర్శులు చుక్క లింగయ్య,తిరునగరి శ్రీకాంత్, ఎదునూరి సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ కృతమూర్తి,పీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పుల్వామా వీర జవాన్లకు

# కొవ్వొత్తులతో నివాళి



మల్హార్, ఫిబ్రవరి15 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల పరదిలోని పెద్దతుండ్ల గ్రామంలో కాంగ్రెస్ యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ఉగ్ర దాడిలో అమరులైన వీర జవానుల స్మారకార్థం యువకులు, గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి 40 మంది వీర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నరేష్, ప్రశాంత్, జగన్, సమ్మయ్య, చరణ్ తేజ్, రవితేజ, లడ్డు రమేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం పొడగింపుపై హర్షం



మల్హార్, ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య : ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాల (పిఏసిఎస్) పాలకవర్గాల పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడగించడంతో తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం బాణసంచా పెల్చీ ,స్వీట్స్ పంచి సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.పిఏసిఎస్ లకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించారు.ఐదేళ్ల పూర్తి కావడంతో ఈనెల 14న వాటి పదవీ కాలం పూర్తయింది. ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం పాలకవర్గాల పదవికాలాన్ని ఆరు నెలలపాటు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల, అడ్వాలపల్లి కాంగ్రెస్ గ్రామశాఖల అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, అజ్మీరా రాజునాయక్,యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్ ,మాజీ సర్పంచ్ రాజు నాయక్,కాంగ్రెస్ నాయకులు అడ్వాల మహేష్, కిషన్ నాయక్,నర్సింగరావు,రమణ రెడ్డి,బండ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఒక్కరు ఉన్నత స్థాయికి వెళ్లినా
## కుటుంబం మొత్తానికే ఎంతో ఉపయుక్తం




పర్వతగిరి (ఫిబ్రవరి 16) సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాల స్కేఎఖి కొంకపాకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ .బిక్షపతి అధ్యక్షతన జరిగిన పేరెంట్ టీచర్స్ సమావేశానికి పరిశీలకులు గా పర్వతగిరి మండల తహసిల్దార్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు రాబోయే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి సూచనలు మరియు సలహాలు ఇచ్చినారు. ఈ సందర్భంగా వారు పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కుటుంబంలో ఒకరు గనుక ఉన్నత స్థాయికి చేరుకుంటే ఆ కుటుంబంలో వారితో పాటు వారి బంధుమిత్రులకు కూడా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, అదొక ప్రేరణగా మిగులుతుందని మరియు రాబోయే తరాలకు ఒక దిక్సూచిగా మారుతుందని తెలియజేశారు. కాబట్టి పిల్లలు చదువుపై మనస్సు లగ్నం చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య: అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలను కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5107 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. 17 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్రూమ్, పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్వో కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మంచినీరు, పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, పోలీస్ సిఐ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడిని తొలగిస్తే ఊరుకునేది లేదు



## అధికారులకు సూచించిన ఆలయ కమిటీ
## కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

ములుగు రూరల్, ఫిబ్రవరి 15 ( మేజర్ న్యూస్ సూర్య ) : ములుగులోని బస్టాండ్ పక్కను ఉన్న పోచమ్మ గుడిని అబివృద్ధి పేరిట కూల్చవేయొద్దని, తొలగిస్తే ఊరుకునేదిలేదని ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ వాసులు అధికారులకు తేల్చి చెప్పారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా బస్టాండ్ ను ఆనుకొని ఉన్న పోచమ్మ గుడిని తొలగించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని తెలిసిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 50ఏళ్లుగా గ్రామదేవతగా కొలుచుకుంటున్న పోచమ్మ తల్లి గుడి ములుగు జిల్లా కేంద్రంలోని ప్రజలకు ఆశీర్వాదాలు ఇస్తూ ప్రజల క్షేమంగా ఉండేలా దీవిస్తోందని, అలాంటి గుడిని తొలగింస్తామనడం సరికాద న్నారు. పోచమ్మ తల్లి ఊరికి రక్షకురాలిగా ఉంటోందని, ప్రతీ ఏటా వందలా దిగా బోనాలతో తరలివచ్చి తల్లికి సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ములుగు గ్రామం పుట్టిన నాటి నుంచి పోచమ్మ తల్లి ఈ గుడిలో కొలువై భక్తులకు దీవెనలు అందిస్తోందన్నారు. ములుగు ప్రజల సం స్క ృతీ, సాంప్రదాయాలను విశ్వసించాల్సిన ఆఫీసర్లు అందుకు విభిన్నంగా గుడిని తొలగిస్తామంటే ఊరుకునేదిలేదని స్పష్టం చేశారు. అన్యమతస్తుల ఆలయాలను ముట్టుకోని అధికారులు హిందువుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించడమేంటని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి సీతక్క సైతం గుడిని తొలగించకుండా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు పోచమ్మ గుడిని తొలగించే ఆలోచన మార్చుకోకపోతే తీవ్రస్థాయిలో ఆందోళనకు సిద్ధమవుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఏరువ పూర్ణచందర్, నేరళ్ల శంకర్, రేసోజు శ్రీధర్, డోలి రమేష్, కూన సుదర్శన్, గాదం కుమార్, యాసం రవి కుమార్, ఎల్కతుర్తి రాజన్న, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: పిఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులతో పిఎం శ్రీ నిధుల వినియోగం, సమగ్ర శిక్షా నిధులు ఖర్చులు, 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన, ఆపార్ నమోదు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం క్రింద జిల్లాలోని టీఎస్ ఎంఎస్ మల్హార్, జడ్పిహెచ్ఎస్ టేకుమట్ల,కాళేశ్వరం, గొల్లబుద్దారం, చెల్పూర్, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ చిట్యాల, టిఎస్ ఎంఎస్గణపురం, ఎంపిపిఎస్ యమన్పల్లి పాఠశాలలు ఎంపిక చేసినట్లు తెలిపారు. పిఎం శ్రీలో ఎంపిక చేసిన ఎనిమిది పాఠశాలలకు రూ. 73,76,640 నిధులు కాగా ఇప్పటి వరకు 49,29,356 రూపాయలు ఖర్చు చేశారని, మిగిలిన నిధులలో నిర్దేశించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో మంజూరు చేసిన నిధులు వినియోగం అయితేనే రెండో విడత నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. పిఎం శ్రీ నిధుల పర్యవేక్షణకు ఎం ఈ ఓ లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని, ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, కంపోస్టు, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ, సోలార్ విద్యుత్తు, గ్రీన్ పాఠశాలలు, ఏకో పార్కు, చారిత్రక ప్రాంతాలకు విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు వివిధ అంశాలలో క్రీడలు,వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయాలని



సూచించారు. పిఎం శ్రీ నిధులతోచేపట్టిన కార్యక్రమాలతో డాక్యూమెంట్ తయారు చేయాలని అన్నారు. బాలికలకు స్వీయ రక్షణ కార్యక్రమాలు .నిర్భహించాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర సేవల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆటలు ఆడించాలని, అందుకు కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచాలని అన్నారు. యు డైస్ నమోదులో జాప్యం జరగొద్దని ఆదేశించారు. ఉన్నతి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.10 తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎఫ్ఏఓ కార్తీక్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### యుద్ధ ప్రాతిపదికన వాహనాలకు

# మరమ్మత్తులు చేపట్టాలి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**బల్దియా వాహన షెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి15 మేజర్ న్యూస్ (సూర్య): యుద్ధప్రాతిపదికన వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ లోని బాల సముద్రంలో గల వాహన షెడ్ ను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మరమ్మతులకు గురైన వాహనాల వివరాలు, షో రూమ్ లకు తరలించి మరమ్మతులు చేపట్టపడుతున్న భారీ వాహనాల వివరాలను, ఎప్పుడు మరమ్మత్తులకు పంపించారో తేదితో సహా తెలియజేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వెహికల్ షెడ్డులో నిరుపయోగంగా పడి ఉన్న వాహనాల జాబిత,వాటిని వినియోగించకుండా ఉండడానికి గల కారణాలు తెలియజేయాలని,చెత్త తరలింపునకు ఉపయోగించే వాహనాలలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న వాహనాలు మరమ్మత్తులకు గురైన వాహనాల సమాచారాన్ని అందచేయాలన్నారు. వెహికల్ షెడ్డు ఆవరణలో ఉన్న మొత్తం వాహనాలు వెహికల్ నెంబర్ల సమగ్ర సమాచారం తో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి,ఈఈ మహేందర్,శానిటరీ సూపర్ వైజర్ నరేందర్,ఏఈ ఫణి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, స్మార్ట్ సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నెక్కొండ, ఫిబ్రవరి 15:రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలు నింపడం, మరమ్మతులు, నవీకరణ, అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నెక్కొండ రోడ్డు ను , నెక్కొండ గూడూరు రోడ్డు, కేసముద్రం నెక్కొండ రోడ్, లను పరిశీలించి రోడ్ల









మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వేలను, రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా హనుమకొండ నర్సంపేట మహబూబాబాద్ నర్సంపేట రోడ్డును, పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులకు ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు

# ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నగరంలోని ఎల్‌బినగర్ మాసుం అలీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న కలెక్టర్**

**విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలెక్టర్ చిట్ చాట్**

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ నగరంలోని ఎల్ బి నగర్ లో గల మాసుం అలీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో నిర్వహించిన పేరెంట్స్ సమావేశం లో కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో కలెక్టర్ చిట్ చాట్ నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల పటిష్టతకు విద్యార్థి వికాసానికి సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాలు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిని నిలుస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చునని తెలిపారు. పిల్లల విద్యా విధాన తీరు పై వారం లో ఒకసారైనా సమీక్షించాలని, పిల్లల విద్య సంబంధిత అంశాలపై ఆయా సబ్జెక్టులు బోధించే టీచర్లతో చర్చించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణను అవలంబిస్తే విద్య తానంతట అదే వస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన ఎంత అవసరమో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు వారి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకునే క్రమం లో బాగుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు





# ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో విద్యాధరి విద్యార్థుల ప్రతిభ

**జిల్లా స్థాయి సైన్స్ పోటీల్లో ముగ్గురికి అవార్డ్స్**

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ వై వి అపర్ణ, డైరెక్టర్ వెంకటేశ్వరరావు**

హనుమకొండ , ఫిబ్రవరి 15 ,మేజర్ న్యూస్ సూర్య: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రతిభా పోటీల్లో హనుమకొండ విద్యాధరి స్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించారు. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటి సైన్స్ విభాగంలో విద్యాధరి స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు పులికంటి ఆశ్రీక, సాయి సహస్ర, సిరి చందన లు జిల్లా స్థాయి విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటి అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులను ఇవాళ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి,ఎస్ వి ఎస్ విద్యాసంస్థల చైర్మన్ తిరుమల్ రావు, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, చిత్ర రాజు చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చాటడంపై విద్యాదరి ప్రిన్సిపాల్ వైవి అపర్ణ, డైరెక్టర్ వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.





## అల్లం బాలకిషోర్ రెడ్డి కానుక అందజేసిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ ఫిబ్రవరి15 మేజర్ న్యూస్ (సూర్య) మనుగొండ గ్రామానికి చెందిన చిన్నారులు వీక్షయ,వంశిక జన్మదినం సందర్భంగా ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన కానుకను కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి,కందికొండ రాజకుమార్ చిన్నారుల కుటుంబ సభ్యులకు అందచేశారు.కార్యక్రమంలో యాగోని రజినీకాంత్,బిట్ల శివప్రసాద్, కాయిత అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరు నాగారం డివిజన్ కేంద్రంలో ఎస్సీ ,బీసీ ఎస్ఎంఎస్ హాస్టల్ ని ఏర్పాటు చేయాలి

**ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ**




ఏటూరునాగారం. ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కమిటీ సమావేశంశనివారం రోజున జరిగింది ఈ సమావేశం బట్ట స్వామి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మలుగు జిల్లా నూతన అధ్యక్షులు జాగటి రవితేజ హాజరై మాట్లాడుతూ ఏటూరునాగారం డివిజన్ కేంద్రంలో ఆరు మండలాలు ఉన్నాయి మండలంలో ఉన్నటువంటి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం లేక అదే విధంగా డివిజన్ కేంద్రంలో , ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ, ఐటిఐ కళాశాలలు ఉన్నా గాని విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్ లేనటువంటి పరిస్థితి ఉన్నది పూర్తిస్థాయిలో విద్య అందలేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువు దూరమవుతున్న అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని అదేవిధంగా అధికారులు స్పందించి ఈ యొక్క సమస్యల పైన పరిష్కరించాలని హాస్టల్లో కూడా ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బట్ట స్వామి, డివిజన్ కమిటీ సభ్యులు నర్సింగరావు, వెంకటేష్ పాల్గొన్నారు

## మరో సారి కులగణన సర్వే

**నేటి నుండి 28 వరకు**

**గతంలో పాల్గొనని వారికి అవకాశం**

**టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ నమోదు ద్వారా పాల్గొన వచ్చు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను మరో సారి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అందరి కోసం కాకుండా గతంలో సర్వే లో పాల్గొనని కుటుంబాలను ఈ సారి సర్వే చేయనున్నారు. ఈనెల 16 నుంచి 28 వ తేది వరకు సర్వే సాగనుంది.

# రవాణా సేవల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి

**సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్**

**నూతనంగా ఎన్నికైన రాష్ట్ర డైరెక్టర్ ను సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



ఏటూరు నాగారం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: సచివాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా. ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్. కలవడం జరిగింది. నూతనంగా ఎంపికైన ఆర్టిఏ రాష్ట్ర కమిటీ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.రవాణా సేవలో ప్రజలకు తలెత్తే సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని. ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని నూతనంగా నియమితులైన ఆర్టీఏ రాష్ట్ర సభ్యులకు సూచించారు. శనివారం రాష్ట ఆర్టీఏ కమిటీ సభ్యులు వసంత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పార్కులు ఏర్పాటు చేయడం. వారానికి రెండుసార్లు పాఠశాలలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట ఆసుపత్రికి తీసుకువెళ్లిన వారికి రూ.5 వెలు పారితోషకం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కృషి చేయడం జరుగుతుందన్నారు. విమానాయన రంగంలో గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎయిర్ లైన్స్ సంస్థలు చరవచూపాలని అన్నారు. యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విమానాయాన రంగంలో అవకాశాలు కల్పించేందుకు అనువైన అంశాలపై ఎయిర్ లైన్స్ . హెచ్ఆర్ బృందాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆర్టీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు చర్చించడం జరిగిందన్నారు. ములుగులో ఆర్టీవో కార్యాలయానికి ప్రభుత్వ భూమి కేటా యించి ఆర్టీవో కార్యాలయ నిర్మాణం చేపట్టడానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ను కోరడం జరిగిందన్నారు. రోడ్డు రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం చేపట్టుటకు నిధులు కేటాయించి. బస్ సర్వీసులను నిరంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం కృషి చేస్తామన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులకు అస్వస్థత



హసన్పర్తి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి మండలం జయగిరి లోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులనికి చెందిన విద్యార్థులు శుక్రవారం అస్వస్థకు గురయ్యారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలోని బాదం చెట్టు యొక్క పండ్లలోని పలుకులు ఆరుగురు విద్యార్థులు తినడం వల్ల అజీర్ణంకు గురయ్యారు. వారికి కడుపు నొప్పి రావడంతో ఆందోళన చెందిన ఉపాధ్యాయులు వెంటనే ఎంజీఎం కు తరలించారు. డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎమ్ జీ ఎమ్ డాక్టర్ల బృందం చే పరీక్షలు నిర్వహించి చికిత్స అందజేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కాకపోవడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. శనివారం ఉదయం డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, వైద్యులు మరొకసారి పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉండటంతో తిరిగి పాఠశాలకు పంపించారు. ప్రస్తుతం విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని ఎం జె పి ప్రిన్సిపల్ వెంకటప్రసాద్ తెలిపారు.

## డబ్ల్యూడిసి నిధులు మహిళా సంఘాలకు పంపిణీ



**సెర్ఫ్ లో గోల్ మాల్...**

**డబ్ల్యూడిసి నిధుల గ్రౌండింగ్ పై చర్యలేవి**

**అనే సూర్య కథనానికి స్పందన**

మల్హర్ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం లోని సెర్ఫ్ శ్రీ లక్ష్మి మండల సమాఖ్యలో సుమారు రెండేళ్లుగా డబ్ల్యూడిసి నిధుల గ్రౌండింగ్ కాలయాపన పై శుక్రవారం సెర్ఫ్ లో కేంద్రం నిధుల గోల్ మాల్, డబ్ల్యూడిసి నిధుల గ్రౌండింగ్ ఆలస్యం పై చర్యలేవి అనే సూర్య దినపత్రికలో కథనం వెలువడిన విషయం తెలిసిందే. కాగా డబ్ల్యూడిసి నిధులు రూ 1.79 లక్షలు పెండింగ్ గురించి వచ్చిన కథనం తో సెర్ఫ్ సిబ్బంది స్పందించి ఆ నిధులు శాత్రాజ్ పల్లి, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, నాచారం గ్రామాల్లోని షెడ్యూల్ మహిళా సంఘాల సభ్యులకు ఆగమేగల మీద పంపిణి చేశారు. డబ్ల్యూడిసి నిధుల జాప్యం పై సూర్య దినపత్రికలో ప్రత్యక కథనం రావడంతో లబ్ధిదారులు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా మరుగున పడిన నిధులను గ్రౌండింగ్ చేసేందుకు యంత్రాంగాన్ని కదిలించిన సూర్య నేటి దినపత్రిక కథనం పట్ల మండల ప్రజలు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ముగిసిన మినీ జాతర..

## మేడారంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు

మేడారం, ములుగు రూరల్, ఫిబ్రవరి 15, ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మినీ జాతర శనివారంతో ముగిసింది. ఈనెల 12న ప్రారంభమైన జాతరలో కన్నెపల్లి, మేడారంలో సమ్మక్క, సారలమ్మ ఆలయాల్లో శుద్ధి పూజలు నిర్వహించారు. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే మహాజాతర అనంతరం మినీ జాతర జరుపడం ఆనవాయితీగా వస్తోంది. వనదేవతల పూజారులు, వడ్డెలు శనివారంతో దేవతల మందిరాల్లో అంతర్గత పూజలు నిర్వహించడంతో మినీ జాతర ముగిసింది. నాలుగు రోజులు సందడిగా జరిగిన మేడారం, బయ్యక్కపెట్, ఐలాపూర్ జాతరకు సుమారు10లక్షల వరకు భక్తులు తరలివచ్చారని అధికారులు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి సీతక్క ఆదేశాలతో కలెక్టర్ దివాకర టీఎస్ సౌకర్యాలు కల్పించారు. ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు. జాతర నిర్వహణలో అధికారుల పాత్ర గొప్పదని దేవదాయ శాఖ ఈవో రాజేంద్ర తెలిపారు. శనివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో వనదేవతలను దర్శించుకున్నారు. ముందుగా జంపన్న వాగులో జల్లుల స్నానాలు చేసి గద్దెల వద్దకు శివసత్తుల పూనకాలతో భక్తులు డోలు వాయిద్యాలు నడుమ గద్దెలకు చేరుకొని పసుపు, కుంకుమ, చీర, సారే, ఎత్తు బంగారం (బెల్లం) ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.





**– బయ్యక్కపేటలో వనం చేరిన తల్లి**

సమ్మక్క పుట్టుపూర్వంగా కొలుచుకుంటున్న తాడ్వాయి మండలం బయ్యక్కపేటలో సమ్మక్క తలపతులు, వడ్డెలు సమ్మక్క గద్దె నుంచి డోలు వాయిద్యాల నడుమ సమ్మక్క తల్లిని వన ప్రవేశం గావించారు. చందవంశీ యులు రఘుపతిరావు, గోపాలరావు, పరమయ్య, కళ్యాణ్ కుమార్, కృష్ణమూర్తి, స్వామి, తలపోతుల స్థానంలో వడ్డెలు సిద్ధబోయిన చలమయ్య కృష్ణారావు, సమ్మయ్య దేవతను వనం చేర్చారు. కాగా, జాతరలు జరిగిన ప్రాంతాల్లో అధికారులు పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.







# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలి**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓలు, ఓపీఓల పాత్ర కీలకం**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూ సూర్య: వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (12) పోలింగ్ కేంద్రాలకు గాను (1,002) ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే ఒక రూట్ కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్ లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామని తెలిపారు. అందులో భాగంగా మొదటి రూట్ లో జనగామ, లింగాల ఘనపురం, రఘునాథపల్లి మండలాలు ఉండగా, రెండవ రూట్ లో కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి మండలాలు, మూడవ రూట్ పరిధిలో చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గడ్ మండలాలు రాగా, నాలుగవ రూట్ పరిధికి నర్మేట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాలు వస్తాయని వెల్లడించారు. ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను



సక్రమంగా నిర్వహించుటలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందుకోసం 17 మంది పీఓలు, 18 మంది ఏపీఓలు, 37 మంది ఓపీఓలు, 18 మంది మైక్రో అబ్జర్వర్ లకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్స్ లలో బ్యాలెట్ పేపర్ తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నంబర్ లు అందించి ఓటింగ్ వేయించాలన్నారు. బ్యాలెట్ జారీ, తదుపరి కౌంటర్ ఫైల్ పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. పురుష, మహిళా ఓటర్ల సంఖ్యను నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఓటర్లు ఓటు హక్కు వినియోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ రంగు పెన్ తో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటు వేసే వ్యక్తి పేరు ప్రక్కన 1 నుంచి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేసి చూపాలని తెలిపారు. వాటికి పకడ్బందీగా సీల్ వేయాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు.ఫార్మ్ - 16, పేపర్ సీల్ అకౌంట్ లను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఓటరుకు ఎడమ చేతి చూపుడు వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు.జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు



తెలిపారు. అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన వాహనంలో సంబంధిత రూట్ ల ద్వారానే పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలన్నారు.ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించకూడదని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు పోలింగ్ విధులు, నిర్వహణ, పోలింగ్ అధికారులు నింపాల్సిన వివిధ ఫార్మ్ ల గురించి, పోలింగ్ కేంద్రంలో కల్పించాల్సిన కనీస సదుపాయాలు, బ్యాలెట్ పేపర్ లో ఓటరు మార్కింగ్, ఎన్నికల చట్టాల నియమనిబంధనలు, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానం, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన బాధ్యతలపై సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, సెక్టార్ అధికారులు, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలి

### వసతి గృహాలలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### షెడ్యూలు ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### వసతి గృహాలను పరిశీలించిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 15, (సూర్య ): ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలని,వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ ను జిల్లా



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్ లోని డైనింగ్ హల్ ను వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు, అక్కేడే వున్న 10వ తరగతి విద్యార్థి శశి మానేంద్ర ను సాయంత్రం అందించే స్నాక్స్ ఆహారం, చదువు గూర్చి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్ ను సందర్శించారు, డైనింగ్ హల్ ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద వున్న అపరిశుభ్రమైనా వాతావరణం వెంటనే తొలగించాలాన్నారు. పదవ తరగతి విద్యార్థులు ,ప్రభాస్ పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడుతూ హాస్టల్ లో కల్పిస్తున్న సదుపాయాలపై, వారికి అందుతున్న ఆహారం,విద్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని సూచించారు.షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలన్నారు.వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.






## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల






మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో పద్మశాలి కులాన్ని స్పష్టంగా నమోదు చేయించాలి

### తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్

### అడ్వైజరి కమిటీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్



శాయంపేట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 16 నుంచి చేపడుతున్న కుల గణన రీ సర్వేలో పద్మశాలి కులస్థులు అందరూ పద్మశాలి కులాన్ని ఎన్యుమరేటర్లతో స్పష్టంగా నమోదు చేయించుకోవాలని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరి కమిటీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో భాగంగా ప్రతి కుటుంబానికి కులగణనను మరో మారు రీ సర్వే చేపడుతుందని అన్నారు. పద్మశాలీ కులస్థులందరూ కాలం 7లో నేతకాని,శాల అని రాయించకుండా పద్మశాలీ అని స్పష్టంగా నమోదు చేయించాలని సూచించారు. కులగణనలో పద్మశాలీ కులస్థుల జనాభా కూడా ప్రభుత్వానిక తెలుస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెరిగే అవకాశం లభిస్తుందని అందుకే ప్రతి పద్మశాలీ కులస్తుడు రీ సర్వేలో పద్మశాలీ అని తప్పకుండా రాయించుకోవాలని మాజీ ఎంపిపి చంద్ర ప్రకాష్ తెలిపారు.

### జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల

## పోలింగ్ స్టేషన్ల తుది ప్రచురణ



మల్హర్, ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జడ్పిటిసి ఎంపిటిసి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో శ్యాం సుందర్ ప్రచురించారు. మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాల పై ఇటీవల పలు రాజకీయ పార్టీల నాయకుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని ఎన్నికల పోలింగ్ స్టేషన్ల వారీగా తుది జాబితాను ప్రచురించారు.

## సహకార సంఘాల పదవీకాలం పెంపు పట్ల హర్షం



గణపురం రూరల్ ఫిబ్రవరి15 మేజర్ న్యూస్ సూర్య: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు పొడగించడం పట్ల ప్రస్తుత పాలకవర్గం హర్షం వ్యక్తం చేస్తూ శనివారం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గణపురం, చెల్పూరు పిఏసిఎస్ చైర్మన్ లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ల ఆధ్వర్యంలో పాలకవర్గాలు సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ ను సత్కరించిన సిఐటియు నాయకులు




స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి15,మేజర్ న్యూస్((సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ నూతన కమిషనర్ గొడిశాల రవీందర్ ను సీఐటీయు మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కోడేపాక యాకయ్య, మున్సిపాలి యూనియన్ నాయకులు గుర్రం లాజర్,బోస్ రాజు, పులి నరసింహులు డి.రవి,స్వామి, కుంభం రాజు, చింత వినయ్, చిరంజీవి ,పూర్ణచందర్, గుర్రం వినయ్, మేడ కోమల, సింగపురం స్వరూప, గుర్రం పెంటమ్మ , ఎల్లమ్మ, లక్ష్మి, సుజాత ,శ్రీను, శ్యామ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# పరీక్షల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి




### సమయాన్ని వృథా చేయొద్దు

### ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలి

### పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య: పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, అందుకు అనుగుణంగా చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ పాఠశాలలో ఎస్సీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 2024-25 వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా పది పరీక్షలకు 31 రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయొద్దని, ప్రతి క్షణాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఏ, బీ, సీ, డీ విభాగాల వారీగా సిలబస్ ను పూర్తిచేసుకోవాలని, ఇప్పటివరకు నేర్చుకుంది, చదివింది ఒక ఎత్తు అయితే పరీక్షలు పూర్తయ్యేంత వరకు విద్యార్థులు చేసే కృషి చాలా ప్రాధాన్యత కలిగిందన్నారు.ఈ వార్షిక పరీక్షల సన్నద్ధతకు ఆరు సూత్రాలను తప్పనిసరిగా అనుసరించాలని, వాటిలో యాక్షన్ ప్లాన్, స్మార్ట్ వర్క్, ఆరోగ్యం, మంచి నిద్ర, సాధన, ప్రేరణ వంటి సూత్రాలను పాటిస్తూ ప్రతి విద్యార్థి పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్సిడిఓ విక్రమ్, మైనారిటీ సంక్షేమ ప్రిన్సిపాల్స్ కుమారస్వామి, అనిల్, ఎస్సీ, బీసీ వసతి గృహాల అధికారులు, నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి



### ప్రత్యేక పూజలు చేసిన బాల బ్రహ్మచారి కిషన్ మహరాజ్

ములుగు రూరల్ , ఫిబ్రవరి 15 ( మేజర్ న్యూస్ సూర్య) : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వజయంతి వేడుకలు ములుగు మండలం దేవగిరిపట్నం ఆలయంలో ఘనంగా జరిగాయి. ఆలయంలో బాల బ్రహ్మచారి కిషన్ మహరాజ్ ఆధ్వర్యంలో భోగ్ భండారో నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు భూక్య జంపన్న ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై పూజలు చేశారు. బంజారాల సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రత్యేకమైనవని, సంత్ సేవలాల్ తమ సంస్కృతిని విస్తరించేందుకు, ప్రజలను బయటి సమాజం నుంచి రక్షించేందుకు జీవిత పోరాటం సాగించారన్నారు. మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేసి బంజారాలను సన్మార్గంవైపు మళ్లించి చరిత్రను, సంస్కృతిని పరిక్షించుకో వాల్సిన అవసరం నేటి సమాజం అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా కుల పెద్దలు, యువకులు, గ్రామపెద్దలు, మహిళలు, పాల్గొన్నారు.

# కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలి

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జిఎస్ఆర్



టేకుమట్ల ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుపొందడం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని పి ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 24 గ్రామపంచాయతీలు, 9 ఎంపీటీసీ స్థానాలకు జరిగే స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేస్తూ ప్రజాధరణ పొందాలని, కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న వివిధ విభాగాల ఇన్చార్జులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సూచించారు. త్వరలో టేకుమట్ల నూతన మండలానికి సింగిల్ విండో మంజూరు కాబోతుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి 600 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ స్థానాలు గెలుచుకుని భూపాలపల్లి నియోజకవర్గం ముందంజలో ఉండే విధంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం బడిన గిద్ద ముత్తారం కాల్వపల్లి గ్రామాలను నూతనంగా ఏర్పడ్డ టేకుమట్ల మండలంలో కలపాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రెండు గ్రామాల ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు ) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పులి తిరుపతిరెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ వాటి జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడేపు సంపత్, చిట్యాల ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, మాదం కొమురయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటగట్టయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, దుబ్యా ల మాజీ ఎంపీటీసీ పోలు దాసరి రాజేశం, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.






# గురుకుల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్,సూర్య: గురుకుల పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినుల భోజనానికి సంబంధించిన మెనూ పట్టికను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందిస్తున్నారా అని పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు బాగా చదువుకోవాలన్నారు.వారి వెంట పరకాల ఆర్డీవో డాక్టర్ కె .నారాయణ, ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు







# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ , ఫిబ్రవరి 15 ,మేజర్ న్యూస్ సూర్య; శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం, మహాభోగ్ భండారో కార్యక్రమం శనివారం ఉదయం హనుమకొండ గిరిజన భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి గిరిజన భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన భవన్ లో జరిగిన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథిగా పాల్గొని సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సంరక్షణ, అడవులను కాపాడుకోవడం అన్ని సామాజిక వర్గాలను సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు. వారి ఆశయాలను అందరం అనుసరించాలని అన్నారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గం, పరకాల నియోజకవర్గం కమిటీలు ఏర్పాటు చేసుకొని సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో



హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, కాజీపేట తాసిల్దార్ బావ్ సింగ్, హనుమకొండ తాహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి , సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, గిరిజన సంఘ నాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## గట్టమ్మ సమీపంలో డీసీఎం వ్యాన్, లారీ ఢీ..

### ఇరువురికి గాయాలు

ములుగు రూరల్ , ఫిబ్రవరి 15 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు సమీపంలోని గట్టమ్మతల్లి ఆలయం వద్ద పత్తిలోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ అదుపు తప్పి లారీని ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఉదయం భద్రాచలం నుంచి పత్తిలోడుతో వరంగల్ వైపుకు వెళ్తున్న డీసీఎం వ్యాన్ గట్టమ్మ సమీపంలోకి రాగానే అదుపు తప్పి హన్మకొండ నుంచి ములుగు వైపుకు వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108లో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. డీసీఎం, లారీ ఢీకొట్టుకోవడంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ములుగు పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.



## మనోజ్ రెడ్డిని సత్కరించి ఎమ్మెల్యే హరీష్ రావు

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి15,మేజర్ న్యూస్(సూర్య): ఇటీవల జనగామ సబ్ జైలు నుంచి బెయిల్ పై విడుదలైన బీఆర్ ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిష్ రావు మనోజ్ రెడ్డిని శాసలువతో సత్కరించారు.



## పాంనూర్ లో కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి15,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లాస్టేషన్ ఘనపూర్ మండలం పాంనూర్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు శనివారం రెండో రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా కమిటీ ఆర్గనైజర్ సఫీర్ మాట్లాడుతూ ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి దాదాపు 57 టీమ్ లు వచ్చాయని తెలిపారు. 2వ రోజు వరకు దాదాపు 40 నుండి50 మ్యాచ్ లు జరిగాయని అన్నారు.ఈ కబడ్డీ పోటీల్లో గెలిచిన వారికి నగదు బహుమతి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు ఇనుగాల గణేష్ రెడ్డి, పొన్న బీరయ్య,ఒగ్గు రాజు,మాదిరెడ్డి కరుణాకర్ రెడ్డి ,కలకోల నరేందర్, ఎండీ అన్వర్, ఎండీ సలీం,జీవన్, రాజేందర్, ఎలేందర్ రెడ్డి,కట్ట ఎల్లయ్య,బి.చంటి, రాకేశ్,శివారెడ్డి, ఎస్ కె మదార్,జాలిగపు నాగరాజు, పొగాకు కుమారస్వామి,దామోదర్ రెడ్డి,మల్లా రెడ్డి,ఎంపైర్లు ఎన్. రాజు,ఏ.కుమార్,సి హెచ్. సుధాకర్,జే.రాజు, ఎన్.ఛందర్,టి.మహేష్, పి.అనిల్,కే. రణదీప్,బి.అరుణ్,వెంకటేశ్, అజయ్ పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ లో సత్తా చాటిన స్టూడెంట్స్






**కేయువిసి ప్రతాప్ రెడ్డి**

**ఎస్సార్ఎఫ్ రెండు దశాబ్దాల సేవలు బేష్**

**రాష్ట్ర, జిల్లాస్థాయి విజేతలకు అవార్డుల ప్రధానం**

**కాకతీయ ఆడిటోరియానికి వేలాదిగా తరలివచ్చిన స్టూడెంట్స్**

**ప్రముఖుల చేతుల మీదుగా అవారడ్స్ ప్రధానం**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

హనుమకొండ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు సత్తా చాటారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. తెలంగాణ బిగ్గెస్ట్ ఒలంపియాడ్ ను గత నెలలో ఎస్ ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించగా గణిత, సైన్సు, ఇతర పోటీల రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి విజేతలకు అవార్డుల ప్రధాన కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్ నిర్వహించడం గొప్ప విషయం అని, సమాజ హితం కోసం ఎస్ఆర్ఎఫ్ సేవలు బేష్ అని కొనియాడారు. అలాగే పలు రంగాల్లో ప్రతిభ చాటుతున్న ఉపాధ్యాయులను, ఉద్యోగులను గుర్తించి అవార్డులను అందజేయడం ఎస్సార్ఎఫ్ ఫౌండేషన్ కే దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ కు వేలాది మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని, వారిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో సమాజం కోసం ఎస్ఆర్ఎఫ్ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభకు కొలమానంగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకోగా, ప్రముఖులను గజమాలతో ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రామచందర్, ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ తిరుమల్ రావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణ, జర్నలిజం డిపార్ట్మెంట్ హెడ్ మల్లేశ్వర్, కేయూ పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, ఎస్సార్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, మోటే చిరంజీవి, శశి, తుమ్మ శరత్, నిర్వాహకులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలి



**ఉపాధి హామీ సామాజిక తనిఖీలో**

**భాగంగా 26 వేల రికవరీ**

**అడిషనల్ డిఆర్డిఓ వెంకట నారాయణ**

వెంకటాపూర్(రామప్ప) ఫిబ్రవరి15 మేజర్ న్యూస్ సూర్య :ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని అడిషనల్ డిఆర్డిఓ వెంకటనారాయణ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 2023 -24 సంవత్సరానికి గాను 23 గ్రామ పంచాయతీలలో ఈనెల 8 నుండి 14 వరకు ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీలు డిఆర్పిలు నిర్వహించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అడిషనల్ డిఆర్డిఓ ఆధ్వర్యంలో సామాజిక తనికి లో జరిగిన సమస్యలపై విచారణ జరిపి ఆయా గ్రామాల ఉపాధి హామీ సిబ్బందికి రికవరీ రూపంగా ఫైన్లు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి కూలీల వద్ద మర్యాదగా ఉంటూ ఎలాంటి తప్పిదాలు లేకుండా కూలీలకు కొలతల ప్రకారంగా డబ్బులు అందేలా చూసుకోవాలని కోరారు. సామాజిక తనిఖీలు వెలువడిన తప్పిదాలకు రూ.26,832 రికవరీ రూపకంగా ఫైన్ విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మూడు రాజు, డివిసి సాంబయ్య ,ఎస్ఆర్పి రజిత ,సోషల్ ఆడిట్ ఏ పి సి అంజా గౌడ్, ఏపీవో లు నారగోని సునీత, అంకుస్, ఈసీ సురేష్ ,టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలుగా కుమ్మరి రమాదేవి



టేకుమట్ల ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి ( అంకుల్ షాపూర్ ) గ్రామానికి చెందిన కుమ్మరి రమాదేవిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి ప్రకటించగా అట్టి నియామక పత్రాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం మండల అధ్యక్షరాలుగా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని, నాపై నమ్మకంతో మహిళా విభాగం మండల అధ్యక్షురాలుగా ప్రకటించడం చాలా ఆనందదాయకమని కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కుమ్మరి రమాదేవి తెలిపారు.

## చల్లాకానుకలు అందజేసిన కార్పొరేటర్



గీసుగొండ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధి లోని పలు వివాహ వేడుకలకు,ఫల పుష్పాలంకరణ కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ హాజరై వారిని ఆశీర్వదించి చల్లా కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ బీ.అర్.యస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చిన మహబూబాబాద్ పోలీస్ అంజయ్య




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్ (సూర్య ): అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యుటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యుటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున రాష్ట్రం రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వివిప్,విప్ నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చుకునే విధానంలో తెలంగాణా తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఐజి ఎస్.కే సిహ్నా చేతుల మీదుగా అందు కున్నారు.ఇందుకు మహబూబాబాద్ జిల్లా తరుపున జిల్లా సూపర్ ఇండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్ రిజర్వు డీఎస్పీ శ్రీనివాస్ మరియు విజయ్ ప్రతాప్,అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆంజయ్యకు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికిఆర్థిక సహాయం



పాలకుర్తి పిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని లక్ష్మీ నారాయణపురం గ్రామానికి చెందిన తుడి నాగన్న అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించారు. ఆ బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం కూరగాయలు నిత్యావసరాలు మరియు 1000 రూపాయల నగదు అందజేశారు.అదేవిదంగా ప్రముఖ వ్యాపారవేత్త కడుదుల మానస నిరంజన్ రెడ్డి గ పెళ్ళిరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించారు.వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ జీడి హరీష్,ప్రతినిధులు ఒగ్రె కుమారస్వామి, చిలకాని భాస్కర్,బండిపెల్లి మధు మరియు మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూసి లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి



శాయంపేట,ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్ సూర్య : హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ లో సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాన్ని శనివారం హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ దేవేందర్ నాయక్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లుఅర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, బందెల తిరుపతి,డాక్టర్ వెంకట్,భానోత్ కిరణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పులి సరోత్తం రెడ్డి గెలుపు కోసం భాజపా ప్రచారం



పాలకుర్తి పిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి నల్లగొండ -వరంగల్ - ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ పాలకుర్తి మండలం కేంద్రంలోని సుధా హై స్కూల్ ,ప్రగతి విద్యాలయము, సిద్ధార్ధ విద్యాలయంలో స్థానిక మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులి సరోత్తమ్ రెడ్డి 317 జీవో మరియు ఉపాధ్యాయుల జీతభత్యాలపై అనేకమార్లు ఉద్యమించారని, అదేవిధంగా ప్రైవేట్ విద్యా రంగంలో బడ్జెట్ స్కూళ్ల కొరకు అనేకమార్లు ఉద్యమించారని, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది అని వారిలో ఆర్థిక అభివృద్ధి పెంపొందించాలంటే ప్రభుత్వంతో కొట్లాడగలిగే ఏకైక వ్యక్తి సరొత్తం రెడ్డి మాత్రమే అని అన్నారు.కాబట్టి ఈ నెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహ చారి,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు ,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు రవికుమార్, గిరిజన మోర్చా జిల్లా నాయకులు నూనావత్ శంకర్,యువ మూర్చ నాయకులు అమరేందర్,నవీన్ రెడ్డి, భాస్కర్, ఉపాధ్యాయులు మారోజు భాస్కర్,శ్రీనివాస్,సతీష్,దామోదర్, రజిత,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు



సేవాలాల్ సూచించిన సన్మార్గంలో నడవాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు

సత్యనారాయణ గౌడ్

నర్సింహులపేట,ఫిబ్రవరి15 సూర్య మేజర్ న్యూస్. ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సూచించిన సన్మార్గంలో అందరూ నడవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు మెరుగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని పకీర తండాలో సేవాలాల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వీటితోపాటు అజ్మీరతండాలోని సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద అర్చకుడు వెంకన్న,కీమా మరియు పడమటిగూడెం గ్యామాతండాలో వీరునాయక్,గోల్ బోడ్క తండా పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నైవేద్యం వడ్డించి భక్తులకు పంచారు.అనంతరం మెరుగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ బంజారాల అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషిని కొనియాడారు.సంత్ సేవాలాల్ అర్చకులు భూక్య వెంకన్న,వీరు నాయక్ మాట్లాడుతూ హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేసి సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు.గోల్ బొడ్క తండాలో పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు సంతు సేవాలాల్ జీవిత చరిత్రను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ కమిటీ మండల అధ్యక్షుడు భూక్యా చందులాల్ నాయక్,గుగులోత్ కిషన్ నాయక్,లావుడ్య ఉదయ్ నాయక్,మాజీ సర్పంచ్ భూక్యా శంకర్, సేవాలాల్ గుడి ప్రధాన అర్చకులు అజ్మీరా వెంకన్న,భూక్యా అనిల్ నాయక్,సుధాకర్ నాయక్,డాక్టర్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాలకుర్తి లో సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు






### పాలకుర్తి మండల కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి సంబరాలు జరిపిన గిరిజన ప్రజలు ర్యాలీలో పాల్గొని నృత్యాలు చేసిన పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి పిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య)సేవాలాల్ మహరాజ్ గారు బంజారా సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవచేసిన మహానుభావులని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ అను మల్ల ఝాన్సీ రెడ్డి లు అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాన్నివారు స్మరించుకొని సేవాలాల్ గారి ఆదర్శాలు, బోధనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాజ సమగ్రాభివృద్ధికి ప్రేరణగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు.సంత్ సేవాలాల్ మహరాజ్ గారి జీవితం, బోధనలు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా, సమస్త మానవాళికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సేవాలాల్ గారి సిద్ధాంతాలు, సద్గుణాలు సమాజంలో సత్యం, ధర్మం, సమానత్వం స్థాపనకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల బంజారా నాయకులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి15 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చాంబర్లో పిసిపి ఎన్ డి టి డిస్టిక్ లెవెల్ అడ్వైజరి కమిటీ మీటింగ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం వాటిని నిర్వహించిన,ప్రోత్సహించిన వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని,అట్టి స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు హెచ్చరించారు. ప్రతి స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ప్రతీ నెల 5వ తేదీ ఫామ్ ఎఫ్ నివేదికలను సమర్పించాలన్నారు.స్కానింగ్ కేంద్రాలలో ఎవరైనా రేడియోలోజిస్ట్ / గైనకాలజిస్టు మారిన క్రమములో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కి సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాలు నిర్వహించాలి అని ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్ సింగ్ డాక్టర్ అర్చన మాత శిశు సంరక్షణ అధికారి, అభ్యుదయ సేవాసమితి అధ్యక్షులు మండల పరుశురాములు,డి పి హెచ్ ఎన్ ఓ జ్ఞానసుందరి,ఎల్డి కంప్యూటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా వృక్షర్చన కార్యక్రమం మొక్కను నాటి,పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి15 మేజర్ న్యూస్ (సూర్య)ఈ నెల 17 న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ ను మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్నారు.ఈ మహెూత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త పాల్గొని మూడు మొక్కలు నాటలానే ఉద్దేశం లో భాగంగా పోస్టర్ ను ఉర్సు నాగమయ్య దేవస్థానం లో శనివారం వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. అనంతరం మొక్కలను నాటి సెల్ఫీ తీసి కార్యకర్తలకు కార్యక్రమం గురించి వివరించారు.ఈ నెల 17 న కేసీఆర్ జన్మదిన సందర్భంగా జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు మహా వృక్షార్చన కార్యక్రమం లో భాగంగా వరంగల్ తూర్పు లోని ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మూడు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. మొక్కలను నాటి వృక్షర్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకుగుర్తింపు లభిస్తుంది

### టిపిసిసి అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ టిపిసిసి అధ్యక్షుల్ని కలిసిన మండల నాయకులు వరిపెల్లి పూర్ణచందర్



నెల్లికుదురు ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్(సూర్య) రానున్నస్థానిక సంస్థలఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ కోసంకష్టపడ్డ ప్రతి కార్యకర్తకుగుర్తింపు లభిస్తుందని టిపిసిసి అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ తెలిపినట్లువరిపెల్లి పూర్ణచందర్ అన్నారు.శనివారంహైదరాబాదులోని గాంధీభవన్లోకాంగ్రెస్ టీపీసీసీఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం పూర్ణచందర్ మాట్లాడుతూఎన్నికలలో బీసీ రిజర్వేషన్ ప్రతిపాదన వస్తే తనకు జడ్పిటిసి గాఅవకాశం కల్పించాలని కోరడంతోకార్యకర్తకు అవసరం వచ్చిన ప్రతి చోట కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని,ఎవరు అధైర్య పడవద్దు అని హామి ఇచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పదవులు పొందిన వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ,లకు 80% రిజర్వేషన్లను కేటాయించాలి.

## తక్షణమే ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు పంపాలి.

## ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి




నడి కూడ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్. సూర్య. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీలకు 80 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని ధర్మ సమాజ్ పార్టీ నడి కూడ మండల ప్రధాన కార్యదర్శి బుస్స తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42% శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించే నిర్ణయం తీసుకున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించింది. దానికి కొంతవరకు అభినందనలు, కానీ బీసీ, జనాభా కు ఆ 42 శాతం రిజర్వేషన్లు సరిపోవు.. బీసీ, జనాభా కు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలి. ఈ విధంగా అన్ని వర్గాలకు రిజర్వేషన్లు అనిపించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. భారతదేశం మొత్తం లోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో అత్యంత వెనుకబడి శతాబ్దాలుగా తిండికి, బట్టకు, భూమికి, మానవ గౌరవానికి, దూరమై అగ్రవర్ణ భూస్వామ్య వ్యవస్థ పాదాల కింద.. నలిగిపోయి అణచివేతకు గురై మరియు అత్యంత ఎక్కువ జనాభా కలిగి ఉన్న 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు.. తమిళనాడు రిజర్వేషన్స్ మోడల్ " తరహాలో. ఈ తెలంగాణలో కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, వర్గాలన్నింటికీ 80 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. దాని కొరకు వెంటనే అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచి ఇప్పుడున్న రిజర్వేషన్లను పెంచుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ,లకు విద్య, ఉద్యోగ, రాజకీయ, రంగాల్లో వారి వారి జనాభా నిష్పత్తి ఆధారంగా మరియు వారి సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా 80 శాతం రిజర్వేషన్ కేటాయించాలి. అందులో భాగంగా. బీసీలకు 50% రిజర్వేషన్లను కేటాయించాలి. ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి. ఎస్టీలకి 10% రిజర్వేషన్లు కేటాయించాలి. మొత్తం కలిపి బీసీ, ఎస్సీ , ఎస్టీ,లకు 80 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ డిమాండ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీని సమావేశపరిచి పైన చెప్పిన 80% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి దాని వెంటనే పార్లమెంటుకు పంపాలి. అంతటితో రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోకుండా కేంద్ర ప్రభుత్వంతో యుద్ధం చేసి పార్లమెంట్ మెడలు వంచి 80% రిజర్వేషన్లను భారత రాజ్యాంగ రక్షణ గోడల మధ్య 9వ షెడ్యూల్లో పెట్టించాలని అంత పెద్ద పోరాటం కొరకై రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు ఎంతటి పోరాటమైన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అని బుస్స తిరుపతి ప్రభుత్వంపై విరుచుకపడ్డాడు.

# దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ కుల గణన సర్వే

## బురదజల్లే ప్రతిపక్షాల మాటలు నమ్మద్దు

## సర్వేలో పాల్గొనని వారు ఈనెల 16 నుండి 28 వరకు నమోదు చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి



పరకాల రూరల్ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్. సూర్య. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే దేశ చరిత్రలోనే ఆదర్శంగా నిలిచిందని పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి అన్నారు ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చేసిన కుల గణన సర్వేను జీర్ణించుకోలేని ఓర్వలేని బిజెపి బి ఆర్ ఎస్ ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ తెలంగాణ ప్రజలను మాయమాటలతో సోషల్ మీడియాలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలు ఎవరు నమ్మకూడదు అని అన్నారు. ఎవరైనా సర్వేలో పాల్గొని వారు ఉంటే ఈ నెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంబంధిత కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా కుల గణన చేసి బీసీలకు అసెంబ్లీ సాక్షిగా 42% స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు కేటాయించడం పై జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై నిలాపనిందలు వేస్తూ పబ్బం కడుతున్నారని పేద ప్రజల ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కుల గణన సర్వేలో నమోదు చేసుకోకుండా వలస వెళ్లిన వారు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని. తెలియజేశారు.

## శాంతమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



పరకాల రూరల్ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్. సూర్య. పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి తల్లి కొమ్మిడి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. శాంతమ్మ అంత్యమయాత్రలో బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని వారిని పరామర్శించి శాంతమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట అంతిమయాత్రలోబిజెపి పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, బీజేపీ నాయకులు తండ కుమారస్వామి, ఎదునూరి లింగయ్య, చిర్ర చక్రపాణి,మల్లారెడ్డి, జన్ను లింగయ్య, ప్రమోద్ కుమార్, కొమురయ్య,తడుక సురేష్,రవీందర్ యాదవ్, బుచ్చిరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# పులిగిల్ల పాఠశాలలో బాలసభ కార్యక్రమం..





నడికుడ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్. సూర్య. నడికుడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో బాలసభ కార్యక్రమం పిల్లల ఆనందోత్సవాల మధ్య నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి సృజనాత్మకత తో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చిన్నారులు కథలు చెప్పడం తో పాటు సామెతలు తెలుగులో పద్యాలు, డైలాగ్స్, పాటలు పాడడం ,క్విజ్ ,డాన్స్ వంటి మొదలైన అనేక కార్యక్రమాలు విద్యార్థులు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను సంతోషపరచడం జరిగింది . విద్యార్థులలో అభ్యాసన నైపుణ్యాలను మరియు జీవన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రతినెల మూడవ శనివారం వారాంతపు బాలసభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బాలసభ విద్యార్థులలో నిక్షిప్తమై ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తుందని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమం లో పాఠశాలప్రధానోపాధ్యాయులు పి సంపత్ రెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉమ, పద్మ, కవిత ప్రదీప్ రాజేష్ ఆదిలక్ష్మి మరియు నిరోష ఉపాధ్యాయులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పబ్బ సరిత, అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, మరియు సూరమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది .

# దాతల సహకారంతో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



శాయంపేట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ సూర్య : నిరుపేద కుటుంబానికి చెందిన కోగిల అరవింద్ గత కొద్ది రోజుల క్రితం రైలు పట్టాల పై పడి తన రెండు కాళ్లు మరియు ఒక చేయి కోల్పోయి హనుమకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అతనికి కనీసం బెడ్డు చార్జీలు కూడా కట్ట లేని పరిస్థితుల్లో ఉన్నాడని తెలుసుకున్న మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ దాతల సహకారంతో సేకరించిన రూ,, 40000 రూపాయలను శనివారం గార్డియన్ హాస్పిటల్ లో అరవింద్ తల్లిదండ్రులు సుజాత,శంకర్ లకు అందజేశాడు. ఈ సందర్భంగా అరవింద్ తల్లిదండ్రులకు మనోధైర్యం చెప్పి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట కోగిల శరత్, గట్టు నవీన్, మందర రత్నాకర్ పాల్గొన్నారు.

### షేర్ ఎన్ జి ఓ ఆధ్వర్యంలో

### బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన




హసన్పర్తి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ (సూర్య).ఎల్లాపూర్ లో గల మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే (ఎం.జె.పి )వర్ధన్నపేట స్కూల్ నందు శనివారం బాల్య వివాహాల నిర్మూలనపైన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి షేర్ ఎన్. జిఓ కోఆర్డినేటర్ టీ. శిరీష మాట్లాడుతూ.. మైనర్లకు వివాహం చేసినట్లయితే రూ. 1లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష విధించబడుతుంది అన్నారు. బాలికలు సోషల్ మీడియా పరంగా చాలా జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ఏ హెచ్ టి యు సిఐ వెంకన్న మాట్లాడుతూ.. పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, మత్తుకు బానిసకావద్దని, ట్రాఫికింగ్ కి గురి కావద్దన్నారు. పిల్లల పైన జరిగే ఆగత్యాలు అనేవి 90 శాతం తెలిసిన వారి ద్వారానే జరుగుతుందన్నారు. అలాగే చైల్డ్ లైన్ -1098 సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. హక్కులు అనేవి పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఉంటాయని, ఆ హక్కులకు భంగం కల్గితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 సమాచారం అందించాలని, ఇది 24/7 పని చేస్తుంది అని అన్నారు. యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ ఏ ఎస్ ఐ భాగ్యలక్ష్మి బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని స్టూడెంట్స్ కి సూచించారు. పిల్లలపైన జరిగే అగత్యాల గురించి వివరించిన డిపార్ట్మెంట్ వారికి స్కూల్ ప్రిన్సిపాల్ సరితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓ ప్రతినిధులు , టీ. గాయత్రి, బి.జగన్, ఏ హెచ్ టి యు రామారావు, మోహిన్ పాషా, ఎం జె పి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలైన రామచందర్‌ను పరామర్శించిన నాయకులు



పర్వతగిరి (ఫిబ్రవరి 16 )సూర్య న్యూస్ పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఆర్ఎస్పి. వరంగల్ జిల్లా కార్యదర్శి. వల్లందాస్ కుమార్ సోదరుడైన వలందాస్ రామచందర్. శుక్రవారం రోజున రాత్రి. ఉప్పరపల్లి బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు పడిపోవడంతో గాయాలైన రామచందర్ హనుమకొండలో రోహిణి హాస్పిటల్ లో ప్రస్తుతం చికిత్స పొందుతున్న వల్లందాస్ రామచందర్ ను ఈ రోజున తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు పరామర్శించి ప్రమాదం జరిగిన విషయాలు అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని కల్పించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య. తెలంగాణ అంబేద్కర్ సంఘం మహిళా రాష్ట్ర నాయకురాలు కంజర్ల మహా శ్రీ. తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల మహేష్. తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్. జంగిలి భాస్కర్ పాల్గొన్నారు

# వృక్షార్చన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి





నర్సంపేట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర సాధకుడు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 17వ తేదీన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్వయం పాలకుడు,తెలంగాణ సాధకుడు తెలంగాణ ప్రజలందరి అస్తిత్వానికి ప్రతీకైనటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా లక్ష వృక్షార్చన నాటే కార్యక్రమంలో అందరూ కూడా భాగస్వాములు కావాలని దిని ఒక స్పిరిట్ గా తీసుకోవాలని ప్రజలను కోరారు.కెసిఆర్ అంటేనే పచ్చదనం, కెసిఆర్ అంటే పల్లె సంస్కృతి సాంప్రదాయం నిలువుటద్దం అని అన్నారు.తెలంగాణ పల్లెలన్నీ పచ్చదనంతో మురిసేటట్లుగా, ఆనాడు తీరొక్క చెట్టు పెట్టి,హరితహారాన్ని ప్రపంచంలోనే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినటువంటి చరిత్ర కె సి ఆర్ ది అని అన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు సంవత్సరాలు హరిత మిత్ర అవార్డ్స్ ను ఒక్కడి ప్రజలు సాధించారని అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజర్ ఇచ్చిన ఈ యొక్క కార్యక్రమాన్ని కూడా నర్సంపేట నియోజకవర్గ ప్రజలు వరంగల్,ప్రజలు భాగ్యస్వాములు కావాలని కోరారు.కేసీఆర్ జన్మదిన సందర్భంగా తీరక చెట్టు పెట్టి,చెట్టు పెట్టడమే కాకుండా. దాని పిల్లల వల్లే చూసుకుని నీళ్లు పోసుకుని పెంచాల్సిన బాధ్యత అందరి మీద ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, నియోజకవర్గ యువనాయకులు సుంకరి సంతోష్ రెడ్డి,జమల్ హరిత సేన డివిజన్ కో ఆర్డినేటర్ సధిరం వినయ్ భాస్కర్,పట్టణ టిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్, బోడ మురళి నాయక్,మాజీ సర్పంచ్ లావుడ్య తిరుపతి, గందు శ్రీధర్,పొగాకు బాలకృష్ణ, రుదీర్,నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కుటుంబం బిసిలపై కపట ప్రేమ చూపిస్తుంది

### బిజెపి బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తుంది

### కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

### ప్రొఫెసర్ వెంకటనారాయణ

ధర్మసాగర్ ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్)బీ కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విమర్శించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాలు పరిపాలించిన కల్వకుంట్ల కుటుంబం ఏ రోజు బీసీలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. బీసీ గణన చేపట్టకుండా కేంద్రంలోని బిజెపి సర్కార్ బీసీలను ఓటు బ్యాంకు గా చూస్తూ సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు బీసీలపై కపట ప్రేమను చూపిస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ నేటి వరకు బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకుండా మాటలకే పరిమితమైందని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లేషన్లో బీసీలకు అనేక హామీలు ఇచ్చి మరిచిపోయారు అన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకొని రెండవ బడ్జెట్ లో నైనా బీసీలకు తగినన్ని నిధులు కేటాయించేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గణన చేపట్టి బీసీలకు ఆశలు రేకెత్తించిందని అయితే స్వయంగా పార్టీ అగ్రనేత ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. నేటి ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని రాజకీయంగా మాత్రమే ప్రకటిస్తే సరిపోదని అన్నారు. సివిల్ కాంట్రాక్టుల్లో సైతం 42 శాతం బీసీలకు కాంటాక్ట్ కేటాయించే విధంగా చూడాలన్నారు, విద్యార్థులకు నేటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్ అనేది లేకుండా చేశారని ఆయన విమర్శించారు. బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లను దాదాపుగా రద్దు చేసే వైపే ప్రభుత్వం పని చేస్తుందని నేడు ఆయా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండవ బడ్జెట్ లోనైనా విధులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 15(మేజర్ న్యూస్ సూర్య):గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను శనివారం భీమదేవరపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, గిరిజనులతో కలిసి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అని అభివర్ణించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రకృతి సంరక్షణ, సామాజిక వర్గాల సమానత్వం కోసం సేవాలాల్ కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు.

# ఒకటో వార్డులో మట్టి రోడ్లకు మరమ్మతులు, మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు



నర్సంపేట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోనీ 1వ వార్డు లో పలుచోట్ల మట్టి రోడ్ల మరమ్మతు పనులు,మరియు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను పనితీరును పరిశీలించిన తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం మాదన్నపేట రోడ్డు చర్చి నుండి ఎం సి పి ఐ (యు) కాలనీ వాసులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని మునిసిపల్ అధికారులకు తెలియజేయగానే రెండు సిమెంట్ పైపులు చర్చి దగ్గర వెయ్యడం జరిగింది అన్నారు.అదే విధంగా గతంలో 1వ వార్డులో గుడిసె వాసుల దగ్గర మరియు కొన్ని చోట్ల వెయ్యలేదు అట్టి విషయం పై మిషన్ భగీరథ ఏఈ తో మాట్లాడి ఎక్కడైతే మిషన్ భగీరథ పనులు జరగలేదో అక్కడ కొత్త పైప్ లైన్లు వేయించడం జరిగింది.వేసవి కాలంలో నీటి కొరత లేకుండా చేస్తాం అని వార్డు ప్రజలకు తెలియచేశారు.

## నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన స్వర్ణకార సంఘం సభ్యులు



పాలకుర్తి పిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్ర నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన మరోజు భీష్మాచారి( అంధుడు),ఉపేంద్ర దంపతుల కుమార్తె సృజన వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన పాలకుర్తి మండల స్వర్ణకార సంఘం సభ్యులు అందుడు భీష్మ చారి తన కుమార్తె వివాహం కోసం ఆర్థిక సహాయం కోసం వేచి చూస్తున్న తరుణంలో మండల స్వర్ణకార సంఘం సభ్యులు తక్షణమే స్పందించి 13116=00(పదమూడు వేల నూట పదహారు రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీపాద ఉప్పలా చారి,పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముత్తోజు రాజు,కార్యదర్శి కడార్ల భానుచందర్, కందుకూరి రాజేంద్ర చారి,కొండపర్తి విష్ణు మూర్తి,నంగునూరు సత్యం, శ్రీపాద శ్రీరాములు,మారోజు బిక్షపతి, విశ్వనాధుల మోహన చారి, పెండోట రవీంద్ర చారి, రామగిరి నాగరాజు, సోమేశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ జ్యోతి (మహిళా ) మండల సమాఖ్యలో వెలుగు చూసిన అవినీతి




## సోషల్ ఆడిట్లో దాదాపు 50 లక్షల గోల్మాల్ గ్రూప్ లీడర్లు వివోఏల మధ్య జరిగిన అవినీతి లబోదిబో అంటున్న గ్రూపు సభ్యులు అవసరమైతే రెవెన్యూ రికవరీ చట్టాన్ని ఉపయోగిస్తాం అధికారులు

ధర్మసాగర్ ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) ఇందిరా క్రాంతి పథం పేరుతో తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలను సంఘటితం చేస్తూ ఆర్థిక స్వయం సమృద్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకం నేడు అబాసపాలు అవుతుంది. ఇందుకు కారకులు సంఘం సభ్యులా? లీడర్లా,వారి మధ్యలో పనిచేసే ఉద్యోగులా అన్నది ఎవరు తేల్చలేక పోతున్నారు. స్వయంగా ఈ సంఘాలన్నీ రిజిస్టర్ సంఘాలు కావడంతో సభ్యులు ప్రాథమికంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేకున్నప్పటికీ పోగొట్టుకున్న డబ్బులు మాకు ఎవరిస్తారు అన్న ఆందోళనలో సభ్యులు ఉన్నారు. విషయంలోకి వెళ్తే ధర్మసాగర్ మండల కేంద్రంలో బిలోపవర్టి లైన్ (బిపిఎల్ )సర్వేను నిర్వహించుకున్నది మొదలు నేటి వరకు సంఘాలు సజావుగానే నడుస్తున్నాయి. సంఘంలోని సభ్యులంతా తీర్మానం చేసి సంఘ సభ్యురాలని ఆదుకోవడానికి బ్యాంకుల ద్వారా, పొదుపుల ద్వారా, శ్రీనిధి ద్వారా సంఘానికి లక్షలాది రూపాయలను అప్పుగా ఇస్తూ మహిళలను ఆర్థికంగా ఆదుకుంటున్నారు. నేడు ఆ సంఘాల ద్వారానే అధికారుల నిర్లక్ష్యము సభ్యుల నిర్లక్ష్యము గానీ ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన రెండు వివో నుండి దాదాపు 50 లక్షల రూపాయల అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్లో తేల్చిచెప్పారు. సోషల్ ఆడిట్ అనంతరం జరిగిన పరిస్థితులు కాస్త ఆందోళనకరంగా ఉన్నాయి. ధర్మసాగర్ మండల కేంద్రంలో మొత్తం ఆరు వివో లు ఉన్నాయి గంగా వివో, యమునా వివో, సాహసవివో, సరస్వతి వివో ,సిరివిఓ, సాగర్ వివోలు ఉన్నాయి వీటిలో సిరి, సాగర్ వివో ల్లో జరిగిన అవినీతిపై సర్వత్ర సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ వివో దాదాపు 30 లక్షల పైచీలుకే అవినీతి జరిగిందని లెక్క తేల్చినట్టు తెలిసింది. సిరి వివోలో దాదాపు 17 నుండి20 లక్షల మేరకు గోల్మాల్ జరిగినట్లు అనుకుంటున్నారు. ఈ విషయాలపై సభ్యులకు లీగల్ నోటీసు సైతం పంపించినట్టుగా తెలిసింది. అయితే పొదుపు చేసుకున్న మొత్తం తో పాటు ప్రభుత్వం ద్వారా, బ్యాంకుల ద్వారా అందించే లావాదేవీల్లో వివోఏ లు కల్పించుకొని సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా అనుకుంటున్నారు. ఈ విషయాలపై ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ తో పాటు, డిఆర్డిఏ పిడికి పరస్పరం ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిసింది. అయితే వివోఏ ల వ్యవస్థకే కళంకం తెచ్చే విధంగా నడుచుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వివో ఏలు, బికే లతో పాటు పలువురి పర్యవేక్షణలో పొదుపు సంఘాలు నడిపించుకుంటారు.

ఇందుకు భిన్నంగా ధర్మసాగర్ మండల కేంద్రంలో అధికారులను కలుపుకొని మొత్తం ఏడుగురికి లీగల్ నోటీసులు అందుకోవటంతో చర్చ మొదలైంది. వివోఏ లు ఆడిట్లో తేల్చిన మొత్తాన్ని పలానా పలానా సమయాల్లో కడతామని సమావేశంలో ఒప్పుకుని అనంతరం సభ్యులకు అధికారులకు లీగల్ నోటీసులు ఇచ్చినట్లుగా అనుకుంటున్నారు. శ్రీనిధి ద్వారా సభ్యులకు రావలసిన మొత్తాన్ని వివోఏలు వారికి ఇష్టం వచ్చిన రీతిగా వాడుకుంటున్నారని, పొదుపు బ్యాంకులో జమ చేయాల్సిన లీడర్లతో పాటు వివో ఏలు సదరు బ్యాంక్ అధికారుల వద్దకు వెళ్లి అధికారులతో మాట్లాడి రుణాలు పొందేలా చేస్తారు. దీంతో బ్యాంకు అధికారులకు వివోఏ లకు సత్సంబంధాలు ఉంటాయి. దీంతో సభ్యులను పక్కనపెట్టి సభ్యులు ఇచ్చే పొదుపులో సైతం వివోఏలే జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు ఈ డబ్బు వాడుకోవడంతో అవినీతి వెలుగు చూసింది. బ్యాంకులో జమ చేయాల్సిన పొదుపులు, వడ్డీలు సైతం జమ చేయకపోవడంతోనే సోషల్ ఆడిట్లో ఇంత పెద్ద మొత్తం బయటపడినట్లు తెలుస్తుంది. ఇంత అవినీతి జరిగిందని ఈ అవినీతి దాదాపుగా 2019 నుండి జరుగుతున్నట్లుగా అనుకుంటున్నారు. సోషల్ ఆడిట్లో స్పష్టంగా తెలిసినప్పటికీ లీడర్లు వివోఏ ల పై విఓఏ లు లీ డర్లపై పరస్పర ఆరోపణలు చేసుకుంటూ డబ్బు కాజేసింది ఎవరన్న విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. సోషల్ ఆడిట్లో లెక్కలు చేసిన విధానం బట్టి చూస్తే 2 గ్రామ ఐక్య సంఘాలను టార్గెట్ చేస్తుండగా మరికొంతమంది గ్రామ్యఐక్య సంఘ నాయకులు వారి వారి ఆర్థిక స్థితిగతులు సకదిద్దుకుంటున్నట్లు తెలుస్తుంది. ఆయా సంఘాల్లోని నాయకులు వివోఏ లపై ఫిర్యాదు చేయగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. లెక్కలు తేలిన సమయంలో వాయిదాల పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న సదరు వివోఏలు చెల్లింపులు చేస్తామని వ్రాసి ఇచ్చి అదే సంఘ సభ్యులకు, అధికారులకు లీగల్ నోటీసులు జారీ చేయడంతో సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాలపై మండలానికి చెందిన డిపిఎం, ఏపీఎం, సీసీలు బాధ్యత తీసుకొని సంఘ సభ్యులు చెల్లించిన మొత్తాలను వివో ఏలు తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జీవో నెంబర్ 58 ప్రకారం పని చేయని లేదా అవకతవకలకు పాల్పడుతున్న వివోఏలను తొలగించే అధికారం సంఘ సభ్యులకు ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు తమ సంఘాలన్నీ రిజిస్టర్డ్ సంఘాలే కాబట్టి ఎంతటి వారైనా ఉపేక్షించేది ఉండదని అవసరమైతే రెవెన్యూ రికవరీ ఆక్ట్ ప్రకారంగా స్థిర చరాస్తులు జప్తు చేయడం జరుగుతుందని పలువురు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారిని వివరణ కోరగా ఈ విషయంలో సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సేర్ఫ్ నిబంధనలు ఎలా ఉంటే అలా చర్యలు తీసుకోవడం తప్పదని ఇప్పటికే స్టేట్ ఫైనాన్స్ డిపిఎం కి పూర్తి వివరాలు అందించినట్లు పిడి మేన శీను వివరించారు.

# తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

## మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గడ్డి వెంకట్ రెడ్డి.

నర్సింహులపేట,ఫిబ్రవరి15 సూర్య మేజర్ న్యూస్.తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మూడు నెలల కమిషన్ తో పాటు గుమస్తాల కిరాయిలు,ఇంటి అద్దెలు,అమాలి చార్జీలు కూడా అప్పులు తెచ్చి షాపులకు కడుతున్నామని డీలర్ల ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి డీలర్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రేషన్ డీలర్లకు రూ.5000 ల గౌరవ వేతనం,క్వింటాలకు రూ.300 ల కమిషన్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొబ్బ సోమిరెడ్డి,కార్యదర్శి వీరస్వామి,మండల ఉపాధ్యక్షుడు గుండాల



భిక్షం,కోశాధికారి మాశెట్టి విజయ,ప్రచారకర్త పొన్నం ప్రభాకర్,ప్రమీల, శంకర్,రేణుక,రామ్మూర్తి, వీరన్న,దేవయ్య,శ్రీధర్,జయమ్మ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోగుల జయశ్రీ నీ పరామర్శించిన కేంద్ర హెూమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్





నర్సంపేట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గోగుల జయశ్రీ నీ హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చూసి వారి కుటుంబ సభ్యులనీ కలసి పరామర్శించిన కేంద్ర హెూమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్. అనంతరం నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## ఉత్తరాషాడ నక్షత్రంలో పడిపూజ మహెూత్సవం



నర్సంపేట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):స్థానిక నర్సంపేట పట్టణంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం నందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం ఉత్తరాషాడ నక్షత్ర శుభ ముహూర్తాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ ధర్మసస్త్ర అయ్యప్ప పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకాలు, మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలోనూ ఆలయ అర్చకులు ఫ్రాన్స్, సతీష్, శివాంకి ల పూజా నిర్వహణలో నూతన వస్త్రులు పూల మాలలు ,కుంకుమ, పసుపు,తేనె పాలు పెరుగు చక్కెర పలు రకాల పంచామృతాల తో అభిషేకాలుచేశారు. అలంకార ప్రియుడు అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం చేసి నైవేద్యం సమర్పించారు. తదనంతరం భక్తులు మహా అన్నదానంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్ మాట్లాడుతూ ఈరోజు ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని దాతగా ఉన్న మాదాపూర్ చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి లను అభినందిస్తూ, తదుపరి ప్రతి మాసం ఉత్తరాషాడ నక్షత్రం రోజున స్వామివారికి పడిపూజ, మహానదనం నిర్వహించడం జరుగుతుంది అని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని స్వామి వారి కృప వారి మీద ఉంటుందని తెలియజేశారు.

## రాయగూడెం ఉర్సు దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి









ధర్మసాగర్ ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలోని దర్గా హజరత్ ఖాదర్ బాబు శైలాని అర్మని దర్గా ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గంధం చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉరుసు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలని ఆయన అన్నారు. ఈ దర్గా ఎప్పటినుండి ప్రారంభించారు ఎలాంటి కార్యక్రమాలు జరుగుతాయి అనే విషయాలను ఎమ్మెల్యే నిర్వాహలను అడిగి తెలుసుకున్నారు. 2006 సంవత్సరంలో ప్రారంభమైన ఈ దర్గా నేడు 19వ ఉత్సవం జరుపుకుంటుందని తెలిపారు. ఈ సంవత్సరం దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి భక్తులు ఉత్సవంలో పాల్గొంటారని తెలిపారు. విదేశాల నుండి సైతం భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. ఏ ఉరుసు ఉత్సవాలు 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఏ ఊరిలో ఉత్సవాల పిఠాధిపతి హజరత్ సయ్యద్ మహమ్మద్ మస్తాన్ అలీషా సైలని అజ్మీర ఈ ప్రాంతంలో జరిగే ఉత్సవాల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ ఉరుసు ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలు, కవాలి కార్యక్రమాలు, గంధం చెదర్ లు సమర్పించడం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మాం జమేఘట్టి కట్టి ఊరేగింపుగా దర్గాలోనికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాసిం, సయ్యద్, అబీద్, అక్బర్ బాబా మహమ్మద్ షా, మొహమ్మద్ గౌస్, కాసిం, మాజీ ప్రజా ప్రతినిధులు, ముస్లిం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని రిజర్వాయర్ ను సందర్శించిన డోర్నకల్ విద్యార్థులు

డోర్నకల్ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య ):వికసిత భారత్ పథకంలో భాగంగా డోర్నకల్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కొత్త గూడెం థర్మల్ పవర్ స్టేషన్ మరియు కిన్నెర సాని రిజర్వాయర్ ను శనివారం సందర్శించారని అక్కడ పని చేస్తున్న ఇంజనీర్లు థర్మల్ పవర్ స్టేషన్ ఎలా పని చేస్తుందో వివరించారని ప్రధానోపాధ్యాయులు నరసింహారావు తెలిపారు. వికసిత భారత్ పథకంలో భాగంగా నేడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరిపిన విజ్ఞాన యాత్ర విజయవంతం అయ్యిందని నరసింహారావు తెలిపారు.కిన్నెరసాని ప్రాజెక్టు నీటి నిల్వ ను వ్యవసాయం, విద్యుత్తు కోసం వినియోగించడం గురించి విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. రిజర్వాయర్ లో బోటు షికారు తో వారి ఆనందం రెట్టింపు అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ అప్పి రెడ్డి, కె శంకర్, ఎస్ శ్రీనివాస్, షేక్ అమీనా, ఎస్ వసంత రాణి, శంకరయ్య ,జి బిచ్చా, ఏ రమేష్, బి దమయంతి ,సాహెబ్ అలి, సమిత, అనిత, బి సీతారాములు,శ్యామల మాలతి పాల్గొన్నారు.



## నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి,అండగా ఉంటానని భరోసా

పాలకుర్తి పిబ్రవరి 15 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామంలో ప్రమాదవశాస్తు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వంగాల నాగరాజు మరణించగా వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి భరోసా కల్పించారు.బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం నుండి రావలసిన 2 లక్షలురూపాయలు ప్రత్యేక చొరవతో ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,జోగు గోపి, జంపాల రాజు,నాయకులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఘనంగా కామ్రేడ్ ధర్మబిక్షం జయంతోత్సవాలు



కురవి ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్ (సూర్య ):గీత పని వారాల సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103 వ జయంతి ఉత్సవాలు సిపిఐ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి,టీజేడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్ లు సంయుక్తం గా మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ బొమ్మగాని ధన బిక్ష నాయకత్వంలో గీత పని వారి సంఘం ఏర్పాటు చేసి వారి హక్కుల కొరకు నిరంతరం శ్రమించిన మహా నాయకుడు కామ్రేడ్ ధర్మ భిక్షంగారని వారు కొనియాడారు.భూమి కొరకు ఈ దేశ విముక్తి కొరకు కార్మిక కర్షకుల హక్కుల కొరకు సమరసశీల పోరాటాలు చేసిన మహా నాయకులను అని వారన్నారు.గీత కార్మికుల వారి అభివృద్ధి కొరకు వచ్చే బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని ప్రతి గ్రామ సొసైటీకి వన పెంపకానికి పది ఎకరాలు కేటాయించాలని ప్రతి కార్మికునికి కాటమయ్య సేఫ్టీ మోకులు అందించాలని కోరారు.ప్రతి జిల్లాలో నీరా కేఫ్లు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.కార్యక్రమం లో గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రామ్మూర్తి గౌడ్ గీత పని వారిలా సంఘం రాష్ట్ర సమితి సభ్యులు బండారి రమేష్ గౌడ్, ప్రముఖ జర్నలిస్టు బాలగాని నవీన్ గౌడ్ గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం బాబు గౌడ్ జిల్లా నాయకులు గోలి రాజన్న గౌడ్ మండల నాయకులు కత్తి వీరన్న గౌడ్ మోటాపోతుల నాగరాజుగౌడ్ బొమ్మగాని అనిల్ గౌడ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య సిపిఐ మండల కన్నం వెంకన్న నిలుగొండ్ల నాగేశ్వరరావు తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి.



కురవి పిబ్రవరి 15మేజర్ న్యూస్ (సూర్య):నిద్రమత్తులో మూత్రవిసర్జనకు దిగుతున్న క్రమంలో భవనం పై నుండి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం కురవి మండలం నేరడ చంద్రు తండాలో చోటుచేసుకుంది. కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ధరంసోత్ శంకర్ ( హరియా),( 38), శుక్రవారం రాత్రి, అతని భార్య మంగమ్మ తో కలిసితన ఇంటి పై నిద్రిస్తున్న క్రమంలో సుమారు 11 గంటల సమయం లో మూత్రానికి అని లేచి దిగబోయిందగా ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడిపోయాడు.తీవ్ర గాయాల పాలైన శంకర్ ను 108 అంబులెన్సు ద్వారా మహబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 1 గంటకు మరణించాడు.మృతుని తండ్రి హరియా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# సంత సేవాలాల్ అందరి ఆరాధ్యదైవం... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్











**శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి సంబరాలు జరిపిన గిరిజన ప్రజలు, ర్యాలీలో పాల్గొని నృత్యాలు చేసిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్**

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డ్ అనంతరం శివారులో సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ గారి 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.భూక్యా మురి నాయక్ దంపతులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా, ఎమ్మెల్యే డా మురళీ నాయక్... సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని స్మరించుకున్నారు. సేవాలాల్ మహరాజ్ బంజారా సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవచేసిన మహనుభావులని వారు పేర్కొన్నారు. సేవాలాల్ ఆదర్శాలు, బోధనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాజ సమగ్రాభివృద్ధికి ప్రేరణగా ఉంటాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు..సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితం, బోధనలు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా, సమస్త మానవాళికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సేవాలాల్ సిద్ధాంతాలు, సద్గుణాలు సమాజంలో సత్యం, ధర్మం, సమానత్వం స్థాపనకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బంజారా ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల బంజారా నాయకులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# కంఠమహేశ్వర స్వామి వేడుకలలో ప్రత్యేక శోభ గా బోనాలు



## గౌడ సంఘం అధ్యక్షులువెంకట్రాములు

నెల్లికుదురుఫిబ్రవరి 15 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో గత మూడు రోజులుగానిర్వహిస్తున్న కంఠమహేశ్వర స్వామివేడుకలలోస్వామివారికి బోనాలు సమర్పించడంప్రత్యేకశోభను సంతరించుకున్నాయని గౌడ సంఘం మండల అధ్యక్షులు పల్లె వెంకట్రాములు అన్నారు.శనివారం మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో గౌడ సంఘంఅధ్యక్షులుపల్లె వెంకట్రాములు ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామిపండుగనుగౌడ సంఘ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించి,బోనాలు సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగాస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన,జల బిందెలు,బోనాలు,స్వామి వారి కళ్యాణాలుఅంగరంగ వైభవంగాగ్రామస్తులతో కలిసి జరుపుకున్నామని అన్నారు.స్వామివారి కళ్యాణానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు అందరు పాల్గొనిస్వామివారి కృపకు పాత్రులు అయ్యారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల రాము,గౌడ కమిటీ చైర్మన్ పల్లె యాకన్న,మాజీ సర్పంచ్ బొమ్మెర అశోక్,మంజుల వెంకట్రామ్,సొసైటీ ఉపాధ్యక్షులు గడ్డం వేణు,బురుగుయాకన్న,మోటపోతుల రవి,గడ్డం కిరణ్,యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.